

ముస్తాబైన కౌతవరం హైస్కూల్

### కౌతవరం జడ్పీ హైస్కూల్

# పూర్వ విద్యార్థుల సమ్మేళనం 14న

**గుడ్లవల్లేరు(కౌతవరం) :** కానూరి దామోదరయ్య జిల్లా పరిషత్ హైస్కూల్ నిర్మించి 60 ఏళ్లు అవుతున్న సందర్భంగా ఈ నెల 14వ తేదీన పూర్వ విద్యార్థుల సమ్మేళనం భారీ స్థాయిలో నిర్వహించ నున్నారు. పూర్వ విద్యార్థి వడ్లమూడి దేశపతి ఆధ్వర్యంలో జిల్లా పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం డైరెక్టర్, పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు వల్లభనేని బాబురావు సారథ్యంలో ఈ వేడుక ఘనంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా హైస్కూల్ ప్రాంగణాన్ని సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. సీసీ రోడ్డు నిర్మాణం, సభావేదిక విస్తరణ పనులు చురుగ్గా నిర్వహిస్తున్నారు. పాఠశాలకు రంగులు వేస్తున్నారు. పాఠశాల అభివృద్ధి ఆంధ్రజ్యోతి మాజీ ఎండి కానూరి జగదీష్ ప్రసాద్ కుటుంబ సభ్యులు రూ. 8 లక్షలు విరాళంగా అందజేశారు. సమ్మేళనానికి హైస్కూల్ పూర్వ విద్యార్థులు బొబ్బాచౌదరి (సింగపూర్), బొబ్బా రాంబాబు (యుఎస్ఏ), జ్ఞానప్రసూనాంబ (ఆస్ట్రేలియా), పరుచూరి చౌదరి (దుబాయ్), వడ్లమూడి వెంకటరావు (సింగపూర్), తానా మాజీ అధ్యక్షులు డాక్టర్ రామ్మోహన్‌రావు తదితర ఎన్ఆర్ఐ లు పాల్గొననున్నారు. షిరిడి సాయి సేవా ట్రస్ట్ కౌతవరం ఛైర్మన్ కానూరి బాల కృష్ణమోహన్(బాలు), కమిటీ వైస్ ప్రెసిడెంట్ తూము చలమయ్య, కోశాధికారి చాపరాల జగన్మోహన్‌రావు, నిర్వహణ కమిటీ కన్వీనర్ కానూరి సత్యంబాబు, తూము కుటుంబరావు, పింకి ప్రసాద్ తదితరులు పర్యవేక్షిస్తున్నారు.

## రెండు వేల మందికి ఆహ్వానం

కౌతవరం జిల్లా పరిషత్ హైస్కూల్ పూర్వ విద్యార్థుల సమ్మేళనానికి రెండు వేల మందికి పైగా పూర్వ విద్యార్థులు హాజరు కానున్నారని ఆహ్వాన, నిర్వహణ కమిటీ అధ్యక్షులు వల్లభనేని బాబురావు తెలిపారు. కౌతవరం గ్రామంలో బుధవారం రాత్రి ఆహ్వాన కమిటీ ముఖ్య సమావేశం నిర్వహించారు. హైస్కూల్ ప్రారంభం నుంచి ఇప్పటి వరకు పూర్వ విద్యార్థులు అందరినీ ఈ ఉత్సవానికి ఆహ్వానిస్తున్నా మన్నారు. బాలకృష్ణ మోహన్ (బాలు), చలమయ్య, చాపరాల జగన్మోహన్ రావు, సత్యంబాబు, ప్రసాద్, కుటుంబరావు, కొల్లి నాన్జి, నాంచారయ్య, రాంబాబు, సుభాష్ చంద్రబోస్ తదితరులు పాల్గొన్నారు.



విద్యుద్దీప కాంతులతో కానూరి దామోదరయ్య జిల్లా పరిషత్ హైస్కూల్



విలేకరులతో మాట్లాడుతున్న పూర్వ విద్యార్థులు

# పూర్వ విద్యార్థులందరూ ఆహ్వానితులే

## నేడే కౌతవరం జడ్పీ హైస్కూల్‌లో సమ్మేళనం - విజయవంతం చేయండి

**గుడ్లవల్లేరు (కౌతవరం)** : కౌతవరం కానూరి దామోదరయ్య జిల్లా పరిషత్ హైస్కూల్ పూర్వ విద్యా ర్థుల సమ్మేళన కార్యక్రమం విజయవంతం చేయాలని ఆహ్వాన కమిటీ, నిర్వాహక కమిటీ అధ్యక్షులు వల్లభనేని బాబురావు అన్నారు. పూర్వ విద్యార్థులు, ప్రస్తుత విద్యార్థు లతో కలిసి శనివారం విలేకరులతో మాట్లాడారు. హైస్కూల్‌లో 60 సంవత్సరాలుగా చదివిన పూర్వ విద్యా ర్థులందరూ ఈ సమ్మేళనానికి ఆహ్వానితులేనన్నారు. ఎవ రికి ఆహ్వానం అందినా, అందకపోయినా మీడియా ద్వారా ఆహ్వానిస్తున్నామని, అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజ యవంతం చేయాలని కోరారు. హైస్కూల్‌లో చదివి ఉన్నత స్థాయిలో స్థిరపడిన వారందరూ హైస్కూల్ అభి వృద్ధికి తమవంతు సహకారాన్ని అందించాలని కోరారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు వేడుక జరుగుతుందని, హైస్కూల్ పూర్వ విద్యార్థులం దరూ తప్పనిసరిగా కార్యక్రమానికి హాజరు కావాలని కోరారు. ఆహ్వాన కమిటీ కన్వీనర్, కౌతవరం షిరిడిసాయి ట్రస్ట్ చైర్మన్ కానూరి బాలకృష్ణ మోహన్(బాలు), కార్యదర్శి వడ్లమూడి దేశపతి, వైస్ ప్రెసిడెంట్ తూము చలమయ్య, కోశాధికారి చాపరాల జగన్‌మోహనరావు, నిర్వహణ కమిటీ కన్వీనర్ కానూరి సత్యంబాబు, కుటుం బరావు, డాక్టర్ రామచంద్రరావు, నరసింహారావు, నాని తదితరులు పాల్గొన్నారు.



### ఆర్వో ప్లాంటు ప్రారంభం

కౌతవరం పీఏసీఎస్ రూ.1.30 లక్షల వ్యయంతో కౌతవరం జిల్లా పరిషత్ హైస్కూల్‌కు సమకూర్చిన రక్షిత తాగునీటి పథకం (ఆర్వో ప్లాంట్)ను సొసైటీ అధ్యక్షులు కానూరి రామ్మోహన్‌రావు, జిల్లా పాల ఉత్పత్తిదారుల సంఘం డైరెక్టర్ వల్లభనేని బాబురావు చేతుల ప్రారంభించారు.





కానూరి జగదీష్ ప్రసాద్‌ను సన్మానిస్తున్న వల్లభనేని బాబురావు, రామచంద్రరావు తదితరులు, హాజరైన పూర్వ విద్యార్థులు

# ఎన్నాళ్లైందో నిన్నుచూసి...

- 60 ఏళ్ల నాటి స్నేహబంధాలు గుర్తు చేసుకున్నారు
- తరగతి గదులలో కూర్చొని తన్మయత్వం చెందారు
- కౌతవరం కానూరి దామోదరయ్య జడ్పీ హైస్కూల్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**గుడ్లవల్లేరు (కౌతవరం):** ఎన్నాళ్లైందో నిన్నుచూసి... గుర్తుపట్టలేనంత మారి పోయావురా... అంటూ 60 ఏళ్ల నాటి స్నేహబంధాలు, ఆప్యాయతానురాగాలను గుర్తుచేసుకున్నారు. ఆదివారం కౌతవరంలోని కానూరి దామోదరయ్య జిల్లా పరిషత్ ప్రాంగణం 5 వేల మంది పూర్వ విద్యార్థులతో ఓ బ్రహ్మోత్సవంలా మారింది. కౌతవరం కానూరి దామోదరయ్య జిల్లా పరిషత్ హైస్కూల్‌లో 60 సంవత్సరాల బ్యాచ్‌ల పూర్వ విద్యార్థుల సమ్మేళనం వైభవంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా కానూరి దామోదరయ్య మనుమడు, 'ఆంధ్రజ్యోతి' మాజీ ఎండీ కానూరి జగదీష్ ప్రసాద్ పాల్గొన్నారు. తొలుత దామోదరయ్య కాంస్య విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఆహ్వానకమిటీ అధ్యక్షులు, జిల్లా పాల ఉత్పత్తిదారుల సంఘం డైరెక్టర్ వల్లభనేని బాబురావు అధ్యక్షతన సభ నిర్వహించారు. పాఠశాల మొదటి బ్యాచ్ విద్యార్థి, సీనియర్ ప్రొఫెసర్, డీన్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యాశాఖ సింగపూర్ కన్సల్‌టెంట్ బొబ్బా వెంకటచౌదరి మాట్లాడుతూ, ఈ పాఠశాలలో చదివిన విద్యాజ్ఞానాలు విదేశాలలో తాము మంచి స్థాయికి ఎదగడానికి ఉపయోగపడ్డాయని చెప్పారు. అమెరికా నుంచి డాక్టర్ బొబ్బా రాంబాబు, కొల్లి బాబు, జంపాని వెంకటేశ్వరరావు, గుత్తికొండి శ్రీనివాస్, బొబ్బా సతీష్, సింగపూర్ నుంచి బొబ్బా వెంకటచౌదరి, వడ్లమూడి వెంకటరావు, ఆస్ట్రేలియా నుంచి జ్ఞాన ప్రసూనాంబ, కానూరి నాని, కిషోర్ విచ్చేసి చిన్ననాటి స్నేహితులతో ఉల్లాసంగా గడిపారు. అలానే ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త, వాతావరణ నిపుణులు డాక్టర్ వడ్లమూడి ఉమామహేశ్వరరావు తన అనుభవాలను పంచుకున్నారు. పూర్వ విద్యార్థులందరూ తమ తరగతి గదులలో కూర్చొని ఆనాటి జ్ఞాపకాలను నెమరవేసుకుంటూ సెల్ఫీలు దిగుతూ తమ పిల్లలకు తాము కూర్చుని చదువుకున్న బెంచీలను చూపించి తన్మయత్వం పొందారు. ఈ సందర్భంగా కానూరి జగదీష్ ప్రసాద్ కుటుంబ సభ్యులు గ్రామంలో నేత్రాలయం నిర్మిస్తామని ప్రకటించారు. దీనిని ఎల్.వి.ప్రసాద్ నేత్రాలయం వారిచే నిర్వహిస్తారని వెల్లడించారు. వెంకట చౌదరి రూ.25 వేలు స్కాలర్‌షిప్‌ల నిమిత్తం అందచేశారు. మంగపతిరావు రూ. 10 వేలు అందచేశారు. ఇ.ఎస్.ఎస్.ఆర్.మోహన్‌రావు సైకిల్‌స్టాండ్ నిర్మించేందుకు రూ.50 వేలు ప్రకటించారు. పూర్వ ఉపాధ్యాయులు సీతారామయ్య, గుత్తికొండ సుభాష్‌చంద్రబోస్, పోలవరపు వెంకటేశ్వరరావు తదితరులను సన్మానించారు. పూర్వవిద్యార్థుల సంఘం అధ్యక్షులు వల్లభనేని బాబురావు, కౌతవరం షిరిడిసాయి సేవా ట్రస్ట్ అధ్యక్షులు కానూరి బాలకృష్ణమోహన్(బాలు), వడ్లమూడి దేశ్‌పతి, తూము చలమయ్య, కానూరి సత్యంబాబు, కొల్లి నాన్జి, పడమటి నాంచారయ్య, సర్పంచ్ పడమటి సుజాత, పింకి ప్రసాద్, చాపరాల జగన్మోహన్‌రావు, తూము కుటుంబరావు, కొల్లి శేషారావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రవాసాంధ్రుల అనూహ్య స్పందన

కొతవరం(గుడ్లవల్లేరు): శ్రీకానూరి దామోదరయ్య జెడ్పీ హైస్కూల్లో 60 ఏళ్ల నుంచి చదివిన విద్యార్థులు ఆదివారం కలవనున్నారని పూర్వ విద్యార్థుల కమిటీ డైరెక్టర్ వల్లభనేని బాబూరావు తెలిపారు. హైస్కూల్లో శనివారం సమావేశాన్ని ఏర్పాటు చేశారు. తమ కమిటీ సమ్మేళన విషయం చెప్పగానే సింగపూర్, ఆస్ట్రేలియా, అమెరికా తదితర దేశాల నుంచి ప్రవాసాంధ్రులు బాగా స్పందించారని మరో కమిటీ డైరెక్టర్ కానూరి బాలకృష్ణమోహన్ (బాలు) అన్నారు. కుటుంబాలతో సమేతంగా ఐదు వేల మంది హాజరు కానున్నారని తెలిపారు. సమావేశంలో కమిటీ డైరెక్టర్లు తూము చలమయ్య, చాపరాల జగన్మోహనరావు, బొబ్బా గాంధీ, తూము కుటుంబరావు, బొబ్బా నరసింహారావు, కానూరి సత్తిబాబు, కొల్లి నాంజీ, జ్ఞాన ప్రసూనాంబ(ఆస్ట్రేలియా), తాళ్లూరి హరిగోపాల్, డాక్టర్ రామచంద్రరావు, ఉపాధ్యాయులు నంబూరి కిరణ్‌కుమార్, నాగరాజు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కమిటీ సభ్యులు


కావలెను

శ్వభారతి స్కూల్‌కు
మరియు బైపాస్ రోడ్
ండి 75000 చ.అ.ల
ల్‌నాటికి భవనం
వారు సంప్రదించండి.

HARATI
HIGH SCHOOL
hna Dist.
9848178388.


సాక్షి Sun, 14 August 2016
epaper.sakshi.com/c/12512222

# అపూర్వ సమ్మేళనం

- మధురానుభూతి మిగిల్చింది
- కొత్తవరంలో ఉన్నత పాఠశాల పూర్వవిద్యార్థుల సమావేశం

**కొత్తవరం(గుడ్లవల్లేరు), న్యూస్‌టుడే :** మండలంలోని కొత్తవరం శ్రీ కానూరి దామోదరయ్య జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన 60 ఏళ్ల పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక ఆదివారం నిర్వహించారు ఈ సందర్భంగా దేశ, విదేశాల నుంచి ఇక్కడ చదువుకున్న పూర్వ విద్యార్థులు, వారి పిల్లలు, మనుమలు వచ్చి సందడి చేశారు నాటి జ్ఞాపకాలను నెమరవేసుకున్నారు ఈ కార్యక్రమానికి దాదాపు మూడు వేల మంది హాజరయ్యారు పాఠశాలతో తమకున్న అనుబంధాన్ని తమ ఉన్నతికి ఇక్కడ పడ్డ పునాదిని గుర్తుకుతెచ్చుకున్నారు



మేం 1959వ బ్యాచ్‌కు చెందిన వాళ్లం దాదాపు 60 ఏళ్ల తర్వాత మళ్లీ మా పాఠశాలను చూస్తుంటే మనసు ఉప్పొంగిపోతోంది కృష్ణ పుష్కరాలంతటి పవిత్రంగా ఈ సమ్మేళనానికి వచ్చాం మాకు విద్యాబుద్ధులు నేర్పి జీవితాన్నిచ్చిన పాఠశాలకు మేం ఏం చేసినా తక్కువే నాడు మేం త్రోబాల్ పోటీల్లో జిల్లా ప్రథమ స్థానం సాధించడం ఇంకా గుర్తుంది మాతో కలసి మా ఉపాధ్యాయులు కూడా ఆటలు ఆడి మమ్మల్ని ప్రోత్సహించేవారు

**- చల్లపల్లి చిరంజీవి, ఎం.కృష్ణవేణి-హైదరాబాద్**



నాది 1959వ బ్యాచ్, మా డ్రాయింగ్ టీచర్ రామారావు మాతో మొక్కలు నాటించి గార్డెన్‌గా తయారు చేయించారు ఉపాధ్యాయ వృత్తిలోకి వచ్చి నేను చదువుకున్న ఈ పాఠశాలల్లోనే కొన్ని నెలలు విద్యాబోధన చేయడం మరుపు రాని అనుభూతి మా అబ్బాయి రాఘవచౌదరి ఇక్కడే చదువుకుని దుబాయ్‌లో ఇంజినీర్‌గా పని చేస్తున్నాడు ఈ అపూర్వ సమ్మేళనం తెలియగానే వెంటనే మా అబ్బాయిని తప్పక రావాలని చెప్పి ఇద్దరం కలిసి వచ్చాం అందర్నీ చూస్తూంటే ఎంతో సంతోషంగా ఉంది

**- అడ్సుమిల్లి ఇందిరాదేవి, రాఘవచౌదరి, దుబాయ్**



మాది 1959 బ్యాచ్ మా హెచ్‌ఎం విష్ణువర్ధనరావు అంటే మాకు హడల్ ఆయన కన్పిస్తే నోట మాట వచ్చేది కాదు అల్లరి మానేసేవాళ్లం అలా చదువుకోబట్టే మేం ఈ రోజు మంచి స్థితిలో ఉండగలిగాం పాఠశాలలో అల్లరితో పాటు చదువును కూడా ఇవ్వగలగాలి అప్పుడే విద్యార్థులు మంచి భవిష్యత్ చూడగలరు మా పాఠశాల ఇలా అన్నీ ఇచ్చింది అందుకే ఈ అపూర్వ సమ్మేళనానికి ఎంతో ఆనందంతో హైదారబాద్ నుంచి వచ్చాం

**- చాపరాల లక్ష్మీదుర్గ, వడ్లమూడి ఇందిర, మాతా జ్ఞానప్రసూనాంబ, మెల్‌బోర్న్, పెన్నేరు వీరకుమారి, వడ్లమన్నాడు**



వ్యక్తి జీవితంలో 60 ఏళ్లు షష్టి పూర్తిగా ఎంతో విలువ ఉంటుంది అలాగే ఒక విద్యాసంస్థ 60 ఏళ్లు దిగ్విజయంగా, మహోన్నతంగా సాగడం అపూర్వమే దీనికి ఎందరో మహానుభావుల కృషి పట్టుదల ఉంది మా తాత నెలకొల్పిన ఈ సంస్థ ఇన్ని వేల మంది జీవితాలకు మార్గదర్శకంగా మారడం గర్వంగా ఉంది ఇప్పటికే మా కుటుంబసభ్యులతో కలసి అభివృద్ధి చేశాం ఇంకా అభివృద్ధి చేసి మరో 60 ఏళ్లు మరెందరికో భవిష్యత్ ఇచ్చేలా తీర్చిదిద్దుతాం

**- కానూరి జగదీశ్‌ప్రసాద్, పాఠశాల నిర్మాణదాత మనుమడు, ఆంధ్రజ్యోతి పూర్వ ఎండీ**



దాదాపు 60 ఏళ్ల తర్వాత మా పాఠశాల విద్యార్థులంతా మళ్లీ కలుస్తున్నాం అనగానే ఎంతో సంతోషం అనిపించింది నేను 1958లో, మా తమ్ముడు 1968లో ఇక్కడ చదువుకున్నాం ఇద్దరం విదేశాల్లో ప్రొఫెసర్లుగా స్థిరపడ్డాం దీనికి కారణం ఇక్కడ వేసిన పునాదే క్రమ శిక్షణ, సొంత పిల్లల వలే ఆప్యాయత, అనురాగం చూపేవారు తప్పు చేస్తే శిక్షించేవారు

**- బొబ్బా వెంకటచౌదరి, సింగపూర్, బొబ్బా రాంబాబు, యూఎస్‌ఏ**



నేను 1964లో ఇక్కడ చదువుకుంటే, మా తమ్ముడు 1968లో చదువుకున్నాం పాఠశాలలో క్రమశిక్షణకు ప్రాధాన్యమిచ్చేవారు తర్వాత చదువు, ప్రతిభ చూసేవారు ఆలస్యంగా వచ్చినా, అల్లరి చేసినా ఉపాధ్యాయులు దండించేవారు ఆ శిక్షకు భయపడి తప్పు చేసేందుకు, పాఠశాలకు ఆలస్యంగా వచ్చేందుకు ధైర్యం చేసేవాళ్లం కాదు పాఠశాలలో ఉపాధ్యాయులు కొడితే ఇంటికెళ్లి చెప్పేవాళ్లం కాదు ఎందుకంటే మేం ఏం తప్పుచేసేమోనని మళ్లీ కొడతారని భయం అలా ఉండేది క్రమ శిక్షణ అలా చదువుకునే నేను వైద్యవృత్తిలోకి, నా తమ్ముడు వ్యవసాయ రంగంలో శాస్త్రవేత్తగా రాణిస్తున్నాం

**- డాక్టర్ చిత్రపు బోస్-యూకే, కృష్ణకిశోర్ ఆస్ట్రేలియా**

## కౌతవరం జడ్పీ హైస్కూల్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం 14న

**గుడ్లవల్లేరు(కౌతవరం) :** కౌతవరంలో దామోదరయ్య జిల్లా పరిషత్ హైస్కూల్ స్థాపించి 60 ఏళ్లు అవుతున్న సందర్భంగా ఆగస్టు 14న పాఠశాల పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమం నిర్వహించనున్నట్లు పూర్వ విద్యార్థుల సంఘం నాయకులు, జిల్లా పాల ఉత్పత్తిదారుల సంఘం డైరెక్టర్ వి.వి.కె.బి సుబ్బారావు, వల్లభనేని బాబురావు తెలిపారు. శుక్రవారం రాత్రి పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆహ్వాన సంఘం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. పాఠశాల పూర్వ విద్యార్థులందరూ సమ్మేళనానికి హాజరై విజయవంత చేయాలని కోరారు. ఈ హైస్కూల్‌లో చదివి జాతీయస్థాయిలో, రాష్ట్రస్థాయిలో ఉన్నతస్థాయిలో ఉన్న పూర్వ విద్యార్థుందరూ కూడా ఈ సమావేశానికి హాజరు కానున్నారని ఆయన పేర్కొన్నారు. బాలు, చలమయ్య తదితరులు పాల్గొన్నారు.


ఆంధ్రజ్యోతి Sat, 30 July 2016
epaper.andhrajyothy.com/c/12122349

ఆంధ్రజ్యోతి

# పూర్వ విద్యార్థులకు పిలుపు

**గుడ్లవల్లేరు (కౌతవరం) :** కౌతవరం జెడ్పీ హైస్కూల్ పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని ఆహ్వాన సంఘం, పూర్వవిద్యార్థుల సంఘం అధ్యక్షులు వల్లభనేని బాబురావు కోరారు.

పూర్వ విద్యార్థుల సంఘ నిర్వాహకులు గురువారం చుట్టపక్కల గ్రామాల్లోని కౌతవరం జెడ్పీ హైస్కూల్ పూర్వ విద్యార్థుల ఇళ్లకు వెళ్లి సమ్మేళనానికి రావాలని ఆహ్వానించారు. ఏర్పాట్ల విషయమై గురువారం సాయంత్రం కౌతవరం గ్రామంలో పూర్వ విద్యార్థుల సంఘం సమీక్ష జరిపింది. కౌతవరం షిరిడి సాయి సేవా ట్రస్ట్ చైర్మన్ కానూరి బాలకృష్ణమోహన్(బాలు), సంఘ సెక్రటరీ వడ్లమూడి దేశపతి, ఉపాధ్యక్షులు చలమయ్య, కోశాధికారి చాపరాల జగన్మోహన్‌రావు, నిర్వహణ కమిటీ కన్వీనర్ కానూరి సత్యంబాబు, ఫుడ్ కమిటీ కన్వీనర్లు ప్రసాద్, కొల్లి శేషారావు, తూము కుటుంబరావు, కొల్లి నాన్జీ తదితరులు పాల్గొన్నారు.



ఆంధ్రజ్యోతి Fri, 12 August 2016
epaper.andhrajyothy.com/c/12441949



సమ్మేళనంలో పాల్గొన్న వేల మంది పూర్వ విద్యార్థులు



అలనాటి ఉపాధ్యాయులకు సన్మానాలు



సరస్వతీదేవి విగ్రహానికి ప్రత్యేక పూజలు



బామ్మా..! మీ ఫ్రెండ్స్ ఇటున్నారు..



ఈ పాత క్లాస్ ఫోటోలో మనం ఇక్కడున్నాం చూడు..



ఏటా ఇలాగే కలుసుకుందాం...

# ఆత్మీయత @ 60

ఒక పాఠశాల స్థాపించిన 60 ఏళ్ల తరువాత ఒకేసారి పూర్వ విద్యార్థులు అందరూ కలుసుకుంటే ఒక సంబరం. అది కానూరి దామోదరయ్య జెడ్పీ హైస్కూల్‌లో ఆదివారం జరిగింది. వయసుతో సంబంధం లేకుండా పండు ముసలివారు కూడా ఉరకలెత్తే ఉత్సాహంతో పరుగుపరుగున వచ్చారు. చదువులమ్మ ఒడిలో అక్షరాలను దిద్దిన వారంతా వివిధ ఉన్నత స్థాయిల్లో ఉన్నా ఇక్కడ అడుగు పెట్టారు. అలనాటి ఉపాధ్యాయులను సన్మానించారు. తొలుత సరస్వతీదేవి, దామోదరయ్య విగ్రహాలకు పూలమాలలు వేశారు. జాతీయ జెండాను కృష్ణా మిల్క్ యూనియన్ డైరెక్టర్ వల్లభనేని బాబూరావు ఎగురవేశారు. పూర్వ విద్యార్థి రాసిన టీటీడీ పాటల పుస్తకాన్ని దామోదరయ్య మనవడు కానూరి జగదీశ్వరప్రసాద్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. హైస్కూల్ అభివృద్ధికి పాటు పడిన ఆయనకు సన్మాన పత్రాన్ని సమర్పించారు. అందరూ కలిసి భోజనాలు చేశారు. సాయంత్రం వరకు సాంస్కృతిక కార్యక్రమాలతో కాలక్షేపం చేశారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల కమిటీ సభ్యులు కానూరి బాలకృష్ణమోహన్(బాలు), తూము చలమయ్య, చాపరాల జగన్మోహనరావు, బొబ్బా గాంధీ, తూము కుటుంబరావు, బొబ్బా నరసింహారావు, కానూరి సత్తిబాబు, కొల్లి నాంజీ, జ్ఞాన ప్రసూనాంబ, తాళ్లూరి హరిగోపాల్, డాక్టర్ రామచంద్రరావు, ఉపాధ్యాయులు నంబూరి కిరణ్‌కుమార్, నాగరాజు పాల్గొన్నారు.

– కౌతవరం(గుడ్లవల్లేరు)

# 14న పూర్వ విద్యార్థుల సమ్మేళనం



కౌతవరం(గుడ్లవల్లేరు): శ్రీకానూరి దామోదరయ్య జెడ్పీ హైస్కూల్లో 60 ఏళ్ల క్రితం టెన్త్ చదివిన విద్యార్థులు ఈ నెల 14వ తేదీన కలువనున్నారని పూర్వ విద్యార్థుల కమిటీ డైరెక్టర్ వల్లభనేని సుబ్బారావు తెలిపారు. బుధవారం ఆయన సమావేశాన్ని ఏర్పాటు చేశారు. తాము గ్రామగ్రామాన పర్యటించి పూర్వ విద్యార్థులను కలిస్తున్నామని కమిటీ డైరెక్టర్ కానూరి బాలకృష్ణమోహన్ (బాలు) తెలిపారు. సమావేశంలో కమిటీ డైరెక్టర్లు తూము చలమయ్య, చాపరాల జగన్మోహనరావు, బొబ్బా గాంధీ, తూము కుటుంబరావు, పడమటి నాంచారయ్య, ఈడె శ్రీను, కానూరి సత్తిబాబు, గుత్తికొండ సుభాష్‌చంద్రబోస్ పాల్గొన్నారు.

సాక్షి Thu, 11 August 2016
epaper.sakshi.com/c/12405887

## అమ్మ ఒడి, చదువుల బడి..

# తీర్చుకోలేని రుణమే

- వైభవంగా కొతవరం ఉన్నత పాఠశాల వజ్రోత్సవం
- వేలాదిగా తరలివచ్చిన పూర్వ విద్యార్థులు



తొలి తరం గురువు జానకిరామయ్యకు సన్మానం



హాజరైన పూర్వ విద్యార్థులు

**కౌతవరం(గుడ్లవల్లేరు), న్యూస్‌టుడే:** అమ్మ ఒడి.. చదువు నేర్పిన బడి, జన్మించిన పల్లె రుణాలు ఎన్నడూ తీర్చుకోలేనివని కౌతవరం పూర్వ విద్యార్థులు భావోద్వేగంతో పేర్కొన్నారు. గుడ్లవల్లేరు మండలం కౌతవరం శ్రీ కానూరి దామోదరయ్య జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన 60 ఏళ్ల పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక ఆదివారం నిర్వహించారు. తొలుత విద్యాలయం నిర్మాణదాత దివంగత కానూరి దామోదరయ్య విగ్రహానికి పూలమాలలేసి, కొబ్బరికాయలు కొట్టి కొవ్వొత్తులు వెలిగించి నివాళులర్పించారు. తొలుత ఆయన విగ్రహానికి ఆయన మనవడు, ఆంధ్రజ్యోతి పూర్వ ఎండీ కానూరి జగదీశ్‌ప్రసాద్ పూలమాలలేసి నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన సభకు జిల్లా పాలసమితి డైరెక్టర్ వల్లభనేని బాబూరావు అధ్యక్షత వహించగా శ్రీషిర్డీసాయి సేవా ట్రస్ట్ ఛైర్మన్ కానూరి బాలకృష్ణమోహన్(బాలు) వ్యాఖ్యాతగా వ్యవహరించారు. సభలో వ్యవసాయశాస్త్రవేత్త వడ్లమూడి ఉమామహేశ్వరరావు, విద్యావేత్త బొబ్బా వెంకటచౌదరి, లండన్ డాక్టర్ చిత్రపు బోస్, లయన్స్ జిల్లా కార్యదర్శి గుత్తికొండ సుబాస్‌చంద్రబోస్, డైట్ మాజీ ప్రిన్సిపల్ ఎంవీజీ.ఆంజనేయులు, ఇస్రో విశ్రాంత శాస్త్రవేత్త మన్నెం వెంకటేశ్వరరావు, తదితరులు మాట్లాడారు. ఈ సందర్భంగా ఈఎస్ఎస్ఆర్. మోహన్ సైకిల్ షెడ్ నిర్మాణానికి ₹ 50 వేలు, సింగపూర్ ప్రొఫెసర్ బొబ్బా వెంకటచౌదరి ₹ 25 వేలు, చల్లపల్లి చిరంజీవి ₹ 10 వేలు ప్రతిభ చూపిన విద్యార్థులకు ఉపకార వేతనాలుగా అందిస్తామని ప్రకటించారు. మాతా జ్ఞానప్రసూనాంబ మహిళలకు, గురువులు, సహోధ్యాయులకు కానుకలు అందజేశారు. సీనియర్ జర్నలిస్టు విన్నకోట శ్రీనివాస్ రచించిన పుస్తకాలను ఆవిష్కరించారు. పూర్వ ఉపాధ్యాయులను, జగదీష్‌ప్రసాద్‌ను సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. వృద్ధులు సైతం ఉత్సాహంగా, హైస్కూల్ ఆవరణలో కుటుంబ సభ్యులతో కలసి తాము చదువుకున్న తరగతిగదులను చూసుకొని మురిసిపోయారు. సామూహిక భోజనాలు చేస్తూ సందడి చేశారు. పీడీ ఇమ్మిడి నారాయణ ఆధ్వర్యంలో హైస్కూల్ విద్యార్థులు ప్రదర్శించిన కోలాటం ఆకట్టుకుంది. ప్రతి బ్యాచ్ విద్యార్థులను పిలిచి బృంద ఫొటోలు దిగారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన కమిటీ ప్రతినిధులను సన్మానించి అభినందించారు.

---

## పూర్వ విద్యార్థుల సమ్మేళనానికి ఏర్పాట్లు

**కౌతవరం(గుడ్లవల్లేరు), న్యూస్‌టుడే:** కౌతవరం ఉన్నత పాఠశాలలో గత 60 ఏళ్లలో చదివిన ప్రతి విద్యార్థి పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనానికి హాజరయ్యేలా చూడాలని పూర్వవిద్యార్థుల ఆహ్వాన ఏర్పాట్ల సంఘం నిర్ణయించింది బుధవారం సాయంత్రం మండలంలోని కౌతవరంలో నిర్వహించిన కమిటీ సమావేశంలో ఈ మేరకు నిర్ణయించారు ఈ సమ్మేళనం వైభవంగా నిర్వహించాలని కమిటీల అధ్యక్షులు వల్లభనేని బాబూరావు, కానూరి బాలకృష్ణమోహన్‌లు పేర్కొన్నారు ఇందుకోసం చుట్టుపక్కల గ్రామాల్లో నాలుగు బృందాలు పర్యటించి ప్రతి విద్యార్థిని ఆహ్వానించాలని తీర్మానించారు కమిటీ ప్రతినిధులు వడ్లమూడి దేశపతి, కానూరి సత్యంబాబు, తూము చలమయ్య, దాసరాల ప్రసాద్, గుత్తికొండ సుభాష్‌చంద్రబోస్, జగన్మోహన్‌రావు, శ్రీను, నాంచారయ్య, రాంబాబు తదితరులు పాల్గొన్నారు

# మధుర తీపి జ్ఞాపకాల సమాహారం



పూర్వ ఉపాధ్యాయులతో కలిసిన టౌన్ హైస్కూల్ పూర్వ విద్యార్థులు

**గుడివాడ, న్యూస్‌టుడే:** గుత్తా రామకృష్ణయ్య పాఠశాల(టౌన్ హైస్కూల్)లో 1991-92 పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు 25ఏళ్ల తరువాత ఆదివారం సమావేశమై తమ మధర తీపి జ్ఞాపకాలను పంచుకున్నారు. వివిధ రంగాల్లో స్థిర పడిన పూర్వ విద్యార్థులు ఆటపాటలతో అపూర్వ కలయికకు వన్నె తెచ్చారు. కొందరు తమ పిల్లలతో, తమజీవిత సహచరులతో సమ్మేళనానికి విచ్చేయటంతో పాఠశాల ఆవరణలో ఆహ్లాదమైన వాతావరణం నెలకొంది. పూర్వ గురువులను ఆప్యాయంగా పలకరించి పాదాభివందనం చేసి ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల అభివృద్ధికి కార్యచరణ తయారు చేసుకున్నారు. డిజిటల్ తరగతి నిర్వహణకు అవసరమైన ప్రొజెక్టర్ స్ర్కీన్, ఆడియోసిస్టమ్, తదితర సామగ్రిని పూర్వ విద్యార్థులు అందజేశారు. ప్రతి ఏడాది అందరూ కలవాలని నిర్ణయించుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

## కౌతవరంలో

**కౌతవరం (గుడ్లవల్లేరు), న్యూస్‌టుడే:** మండలంలోని కౌతవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1990-91 బ్యాచ్ 10వ తరగతి విద్యార్థులు పూర్వవిద్యార్థుల సమ్మేళనం ఆదివారం నిర్వహించారు.

దాదాపు 26 ఏళ్ల తర్వాత కలుసుకున్న వారు ఒకరికొకరు యోగక్షేమాలను తెలుసుకున్నారు. తాము విద్యాభ్యాసం చేసిన తరగతి గదులు, ఆవరణను కలియతిరిగి నాటి స్మృతులను గుర్తుకు తెచ్చుకున్నారు. నాటి ఉపాధ్యాయులు రంగరాజు, నాగభూషణం, కృష్ణలీల, గుత్తికొండ సుభాష్‌చంద్రబోస్, నాగిరెడ్డి, ఇమ్మడి నారాయణ, శ్రీనివాసరావు, నాగరత్నం తదితరులను సత్కరించారు. అనంతరం సామూహిక భోజనాలు చేసి ఫొటోలు దిగారు. పూర్వ విద్యార్థులు బాడిగ నాని, కాట్రగడ్డ శ్రీనివాస్, సందీప్, శివకుమార్, విజయ్ చంద్, తదితరులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.



కౌతవరంలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

## గుడ్లవల్లేరులో..

**గుడ్లవల్లేరు, న్యూస్‌టుడే:** స్థానిక ఎస్ఈ ఆర్ఎం ఉన్నత పాఠశాలలో శనివారం 1992-93 బ్యాచ్ 10వ తరగతి విద్యార్థులు పూర్వవిద్యార్థుల సమ్మేళనం నిర్వహించుకున్నారు. దాదాపు 24 ఏళ్ల తర్వాత కలుసుకున్న వారు తాము విద్యాభ్యాసం చేసిన తరగతి గదులు, ఆవరణలను కలియతిరిగారు. నాటి ఉపాధ్యాయులు టి.సత్యనారాయణ, అరుణ, సూర్యనారాయణరావు, సుబ్రహ్మణ్యేశ్వరరావు, సుధాకర్‌లను సత్కరించారు. అనంతరం సామూహిక భోజనాలు చేసి ఫొటోలు దిగారు. మృతి చెందిన తమ స్నేహితుల కుటుంబాలకు ఆదుకోవాలని నిర్ణయించుకున్నారు. పూర్వ విద్యార్థులు కాకాని ఉమామహేశ్, శాయన కిరణ్, నత్తా రమేశ్, శైలజ, వారిజ, కొత్త కుటుంబరావు, బచ్చు కృష్ణ తదితరులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.



1992-93 బ్యాచ్ విద్యార్థుల సమ్మేళనం

# కొత్తవరంలో 14న పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**కొత్తవరం(గుడ్లవల్లేరు), న్యూస్‌టుడే:** మండలంలోని కొత్తవరం శ్రీకానూరి దామోదరయ్య జడ్పీ హైస్కూల్‌లో ఈ నెల 14న 60 ఏళ్ల పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు జిల్లా పాలసమితి డైరెక్టర్, కార్యక్రమ కమిటీ అధ్యక్షుడు వల్లభనేని బాబూరావు పేర్కొన్నారు. గురువారం ఆయన తన స్వగృహంలో కమిటీ ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. హైస్కూల్ ఏర్పాటు చేసి 60 ఏళ్లు పూర్తయ్యిందన్నారు. ఈ సమ్మేళనానికి దేశవిదేశాల్లో ఉన్న దాదాపు మూడు వేల మందికి సమాచారం అందజేశామన్నారు. 60 ఏళ్లలో కొత్తవరం ఉన్నత పాఠశాలలో చదివిన విద్యార్థులంతా తమ కుటుంబ సభ్యులతో హాజరు కావాలని కోరారు. ఏర్పాట్లపై ఆహ్వాన కమిటీ కన్వీనర్ కానూరి బాలకృష్ణ మోహన్, వడ్లమూడి దేశ్‌పతి, చాపరాల జగన్మోహన్ రావు, తదితరులతో సమీక్షించారు.

**గుడ్లవల్లేరు, న్యూస్‌టుడే:** స్థానిక ఏఏఎన్ఎం, వీవీఆర్ఎస్ఆర్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం నిర్వహించనున్నట్లు పాఠశాల విద్యాడైరెక్టర్ ఎన్ శ్రీనివాసమూర్తి ఒక ప్రకటనలతో తెలిపారు. శని,ఆదివారాల్లో ఇందుకు సంబంధించి క్రీడా, సాంస్కృతిక పోటీలు నిర్వహించనున్నట్లు వివరించారు.

# సందడిగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**కౌతవరం(గుడ్లవల్లేరు), న్యూస్‌టుడే:** మండలంలోని కౌతవరం జడ్పీ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనం సోమవారం నిర్వహించారు. 1985-86 బ్యాచ్ 10వ తరగతి విద్యార్థులు పాఠశాలకు సమీపంలోని కానూరి కల్యాణమండపంలో ఈ కార్యక్రమాన్ని జరుపుకున్నారు. దాదాపు 60 మంది పూర్వ విద్యార్థులు తమ కుటుంబసభ్యులు 200 మంది కలసి తాము చదువుకున్న పాఠశాలను సందర్శించారు. తాము చదువుకున్న తరగతిగదులను, ఆవరణలను కలియతిరిగి నాటి స్మృతులను స్మరించుకున్నారు. అనంతరం కల్యాణమండపంలో పరిచయకార్యక్రమం జరుపుకుని పూర్వ ఉపాధ్యాయులను సత్కరించి బృంద ఫొటో దిగారు. ఆటపాటలతో అలరించారు. అందరూ కలిసి సహపంక్తి భోజనాలు చేశారు. అనంతరం ట్రస్ట్‌గా ఏర్పడ్డారు. ఏర్పాట్లను భానువిశ్వనాథ్, షేక్ అలీం, జాకబ్, కిషోర్, శివశంకర్, రమణ, పద్మ, రజని, అనిల్, హరకృష్ణ తదితరుల ఆధ్వర్యంలో అందరూ పర్యవేక్షించారు.



కుటుంబ సభ్యులతో పూర్వ విద్యార్థుల బృందం